అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 271 | 12-11-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బాంబు దాడి
# నిందితులను వదలబోం

- భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
- బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి

2 లో..

దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలి పెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘట నపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.


## అశ్రునయనాల మధ్య అందెశ్రీ
# అంత్యక్రియలు



2 లో..

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాం ఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడు సార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కా రాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకు ముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ పాల్గొన్నారు.



## నిందితులను
# కఠినంగా శిక్షిస్తాం

- దర్యాప్తు సంస్థలు వేగంగా పనిచేస్తున్నాయి
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

2 లో..



## డాక్టర్ ఉమర్
# సూత్రధారిగా గుర్తింపు

- పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం
- ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల
# బెదిరింపులు



- మహిళ అని కూడా చూడకుండా హేళన
- ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత

6 లో..

## సునీత వ్యాఖ్యలు
# సత్యదూరం



- సానుభూతి పొందే ప్రయత్నం
- తిప్పికొట్టిన మంత్రి పొన్నం

6 లో..

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన
# పోలింగ్

- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

6 లో..





6 లో..

# ఢిల్లీబాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

- విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు
- ప్రధాన నగరాల్లో నిఘా కట్టుదిట్టం

## నార్త్ ఈస్ట్ కనెక్ట్
# ప్రోగ్రామ్

### ఐమాక్స్‌లో చిత్రాల ప్రదర్శన
### స్పెషల్ కమిషనర్ ప్రియాంక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నెల 21,22 తేదీల్లో ఐమాక్స్ థియేటర్ లోని స్క్రీన్ -4, స్క్రీన్ -5 లలో పలు భాషల సినిమాలను ప్రదర్శిం చనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 8 సినిమాలతో పాటు 4 తెలుగు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆయా సినిమాల దర్శ కులు, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొనను న్నారు. ఐమాక్స్ థియేటర్ ను మంగళవారం స్పెషల్ కమిషనర్ సందర్శించారు. సినిమాల ప్రదర్శ నకు, ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బంది కలుగకు ండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకి, థియే టర్ నిర్వాహకులకు సూచించారు. వివిధ వేదికలపై ఐటి, కల్చర్ ప్రోగ్రామ్‌లతో పాటు సినిమాలు ప్రదర్శించ ను న్నట్లు తెలిపారు. తెలంగాణ ఫిలం డెవలప్‌మెంట్ కా ర్పోరేషన్ ఆధ్వర్యంలో సినిమాలు ప్రదర్శిస్తున్నట్లు తెలి పారు. సమాచార పౌర సం బంధాల శాఖ డైరెక్టర్ కి షోర్ బాబు, రాధా కిషన్, ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు, థియేటర్ జనరల్ మేనేజర్ వెంకట ప్రసాద్, ప్రతినిధి రఘు రామ్, జఈక్ష ప్రతినిధి సం జయ్, మాచిరాజు సాయి ప్రసాద్ పాల్గొన్నారు.



# తాగు నీటి సమస్య రాకుండా చర్యలు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు


**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మం గళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలం గాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఊఓఆం కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖఅఅఈ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, పాల్గొన్నారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

### భూటాన్ పర్యటనలో ప్రధాని మోదీ హెచ్చరిక

### బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

### దర్యాప్తు సంస్థలు వేగంగా పనిచేస్తున్నాయి

### కేంద్ర రక్షనమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ చర్యను శాంతికి భంగం కలిగించే పిరికి ప్రయత్నంగా పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం మీడియా సమావేశంలో రక్షణ శాఖ మంత్రి మాట్లాడారు. 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయి. దర్యాప్తు వివరాలు త్వరలోనే వెల్లడిస్తాము. నా దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడుకు బాధ్యులను వదిలిపెట్టం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా పలు ఏజెన్సీలు దర్యాప్తులో భాగం కానున్నాయి. దిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ భేటీ ప్రారంభమైంది. హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ డీజీపీ, కేంద్ర పాలిత ప్రాంతం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీ పేలుడిపై ప్రాథమికంగా అందిన సమాచారం, ఉగ్ర సంస్థల ప్రమేయం, భారీ కుట్రపై సమీక్షిస్తున్నారు.

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

### పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం

### ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.





# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

### పాడెమోసి ప్రేమ చాటుకున్న సీఎం రేవంత్

### హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు

### పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి

### అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం

### ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా

### పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా


### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం







రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా







ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.










# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

## ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు

## టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు

**న్యూఢిల్లీ,**

దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. కొన్నాళ్లు.. జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా ఉన్నాడు. అనంతరం ఫరీదాబాద్ లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారులు అరెస్టు చేశారు. వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు కనుగొన్నారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్..ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు




అనుమాని స్తున్నాయి. ఇక, తాజా పేలుడు నేపథ్యంలో ఉమర్ కుటుంబసభ్యులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి సోదరులు జహూర్, ఆషిక్ నబీలను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఉమర్ తన తల్లికి ఫోన్ చేసి.. లైబ్రరీలో చదువుకోవడంలో బిజీగా ఉన్నందున తనకు ఫోన్ చేయొద్దని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తన ఫోన్‌ను కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. పేలుడుకు కారణమైన కారులో ఓ వ్యక్తి శరీర భాగాలను అధికారులు గుర్తించారు. ఇవి ఉమర్‌వా, కావా అని తెలుసు కునేందుకు అతడి కుటుంసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పేలుడులో ఉమర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారు తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్ ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిన్‌ను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం.3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం.6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార



వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి. దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయించాడు. ఆ వ్యక్తి నుంచి అమీర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమీర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమీర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు. ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు.. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధం ఉన్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం

## రైల్వే, ఎయిర్‌పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం

## క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బ్లాస్ట్ తర్వాత భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటన తర్వాత అన్ని సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు నిఘా పెంచారు.



ప్రధాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్ వద్ద ఢిల్లీ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కేంద్ర భద్రతా సంస్థలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అదనపు సిబ్బందిని మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు.




ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ వద్ద అదనపు పోలీసు దళాలను మోహరించారు. ఏదైనా సంఘటన జరిగితే ఎదుర్కొనేందుకు భద్రతా సంస్థలన్నీ అప్రమత్తంగా ఉన్నాయి. కశ్మీర్ గేట్, సారాయ్ కాలే ఖాన్, ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్స్ వద్ద తనిఖీలను కఠినతరం చేశారు. పోలీసు బృందాలు నిరంతరం ప్రయాణికులను పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీని చేస్తున్నాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించడానికి బస్ టెర్మినల్స్ ఎంట్రీ, ఎగ్జిట్ల వద్ద బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్, హజ్రత్ నిజాముద్దీన్, సారాయ్ రోహిల్లాతో సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్శు శేఖర్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పీఆర్‌పీ అదనపు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ఆవరణ, ప్రవేశ ద్వారాలపై తనిఖీ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయన్నారు. మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజ్ స్కానర్లతో సోదాలు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో ఏదైనా అలసత్వాన్ని సహించబోమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. అయితే, రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న సమయంలో వెంట గుర్తింపు కార్డును తీసుకెళ్లాలని.. లేకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

## తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు

## చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి

**అమరావతి,**



వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీమతం÷-ి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్ధ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷-గ్గ÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్ధసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷-గ్గ÷ట్ చేశారు.2014-19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

## విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర

## భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్,**

అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓ‌ః÷ూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# తిరుమల పరకామణి చోరీ కేసు

## దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి

**తిరుమల,**

తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసి టివి ఫుటేజీని పరిశీలించింది. తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైకాపాలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.

# డీప్‌ఫేక్ సమస్యలపై సిజెఐ ఆందోళన

**న్యూఢిల్లీ,**

ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది డీప్‌ఫేక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్




కూడా తప్పిని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు.ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### సిసిఐ పత్తి కొనుగోలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తలెత్తకుండా పత్తి, ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తల్లాడ, కల్లూరు మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోళ్లను పరిశీలించి, ట్యాబ్ ఎంట్రీ, పంట నమోదులను తనిఖీ చేశారు. కొనుగోలుకు వచ్చిన పత్తిని తేమ యంత్రంతో తేమ శాతం పరిశీలన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. తల్లాడ లోని వెంకట పద్మావతి రైస్ మిల్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి, ట్రక్ షీట్ల నమోదుకు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్ కు సూచించారు.అదనపు కలెక్టర్‌తన పర్యటనలో తల్లాడ మండలంలోని నూతనకల్, రంగంబంజర, కల్లూరు మండలంలోని లింగాల, పుల్లయ్య బంజర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రోజుకు ఎంతమేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది, ఎంతమేర రవాణా చేస్తున్నది, రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని, రైతులకు వారి ధాన్య మొత్తం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూట ముప్పై ఏడో వ జయంతి వేడుక



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నూట ముప్పై ఏడో వ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవం /మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక కుర్రాజులు గుట్ట దగ్గర గల కాహోల్ అనాథ ఆశ్రమం నందు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ఎస్కే అలీమ్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క సేవలను కొనియాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్య అందరికీ అందించే బంగారు భవిష్యత్తు నిచ్చే నిధి అని అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే అలీమ్, గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసింపాషా, ఉపాధ్యక్షులు ఎండి అలీ. సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్, సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్, యమ్ డి బాబాజీ, పాల్గొన్నారు.

# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఐటిడిఏ పి ఓ బి. రాహుల్

**అక్షర కలం /భద్రాచలం**

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం జనజాతీయ గౌరవ్ దివాస్ (జె జి డి జె - రెండువేల ఇరవై ఐదు)వేడుకలు)లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పొందొమ్మిది మండలాలలో గుర్తించిన నూట ముప్పై ఒక్కటి ఆది సేవా కేంద్రాలలో ఈనెలపదమూడో వ తేదీ గురువారం రోజున మొదటి జన్ సున్వాయి సెషన్



కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించి గ్రామాలలోని మౌలిక వసతుల కల్పన మరియు సమస్యల గురించి చర్చించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి జన్ సున్వాయి సెషన్ కార్యక్రంలో భాగంగా పి ఎం-, జన్మన్ డి ఎ-జె జి యు ఎ, ఆది కర్మయోగి అభియాన్ మరియు ఇతర పథకాల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, మరియు గ్రామాలలో నిర్వహిస్తున్న సమీక్షలపై స్థానిక ప్రజల స్పందనలు తెలుసుకోవాలని అన్నారు.

అలాగే ప్రతి ఆది సేవా కేంద్రాలలో పదిహేను నవంబర్ రెండు వేల ఇరవై ఐదు న జాతీయ వేడుకలలో భాగంగా భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని స్మరించుకోవాలని, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ఆది కర్మయోగి కార్యకర్తలు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి తద్వార పురోగతి సాదించాలని, ఇది "ఆవురవ్, వికాస్ ఔర్ సమ్మాన్" ను సూచిస్తుందని మరియు ప్రతి ఆదిశేవా కేంద్రాన్ని ఒక శక్తివంతమైన కమ్యూనిటీని తయారు చేస్తుందని ఆయన అన్నారు. సంబంధిత ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో





ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోనిఇరవైఏడుకుటుంబాలకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను మండల తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఎం ఎల్ ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలు వివాహాలు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ముందస్తు ఆలోచనతో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను అందజేయడం జరుగుతుంది. నియోజకవర్గ ప్రజలు పథకాలను వినియోగించుకోవాలని కోరారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

**అక్షర కలం, ఆమనగలు :**

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శమని కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు బాబా అన్నారు. మంగళవారం బాబా ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ.. విద్యారంగా అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే భారత దేశంలో విద్య విస్తరణకు పునాదులు పడ్డాయని, యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు వారి శివలింగం, సంచార జాతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసల పరమేష్, మండల ఉపాధ్యక్షులు సుదిని కొండల్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కండె సాయి,కలీం,ఇమ్రాన్ శీను తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలం వెలిమినేడు వద్ద మరో ఘోర బస్సు ప్రమాదం

### తృటిలో తప్పించుకున్న 29 మంది ప్రయాణికులు

**చిట్యాల: అక్షర కలం,**





ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాలకు గురై ప్రయాణికుల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు మరవక ముందే నల్గొండ జిల్లా చిట్యాల మండలం లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో 29మంది ప్రయాణికులుతృటిలో తప్పించుకొని సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున చిట్యాల మండలం వెలిమినేడు పిట్టంపల్లి స్టేజి వద్ద హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న విహారి ట్రావెల్స్ సంబంధించిన ఎన్.ఎల్ 01. బి 3250 నెంబర్ గల బస్సు ఇంజన్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో బస్సు ఇంజన్ లో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఇంజన్ లో మంటలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై మెయిన్ డోర్ తో ఎమర్జెన్సీ డోర్ తెరుచుకొని ప్రయాణికులను బస్సు నుండి కిందికి దింపాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది అలా ప్రయాణికులు బయటికి దిగిన ఐదు నిమిషాలకే విహారి ట్రావెల్స్ బస్ మంటల్లో పూర్తిగా దగ్ధం అయింది. ఈ సంఘటనతో మరోసారి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నిర్వాహకుల నిర్లక్ష్యం నిర్వాకం బయటపడింది. వీరికి కేవలం ప్రజల నుండి చార్జీలు వసూలు చేయడమే తప్ప ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతుందని ప్రయాణికులు ఆరోపించారు. ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

# కర్నూలులో అతిపెద్ద బెవరేజస్ ఫ్యాక్టరీ

### ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రాజెక్ట్

### శంకుస్థాపనలో మంత్రి టిజి భరత్ వెల్లడి

**కర్నూలు,**

కర్నూలు జిల్లా బ్రాహ్మణపల్లిలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లిలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో రెండవ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్ కర్నూల్ జిల్లాకు తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమైందని తెలిపారు. మెక్సికో తర్వాత రెండో ప్లాంట్ కర్నూలుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద రెండో ప్రాజెక్ట్ కర్నూలులో నెలకొల్పుతున్నారని తెలిపారు. మూడు వేల కోట్లతో రిలయన్స్ కర్నూలులో పెట్టుబడులు పెడుతోందని... దాదాపు ఐదు వేల మందికి ఉపాధి లభించనుందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ రావడం వల్ల స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎయిర్ పోర్ట్‌లో శిక్షణా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సిగాచి కెమికల్స్ ఓర్వకల్లుకు కెమికల్ ఎ÷-లాంట్ వచ్చిందని తెలిపారు. ప్రతి జిల్లాల్లో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ తెలిపారన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు రూ.23 కోట్లతో మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. సీబీఎన్ బ్రాండ్‌తోనే పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కొనసాగితే ఏపీ అభివృద్ధిలో దూసుకెళ్తుందని.. అలాంటి లీడర్ నాయకత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# ఆ ముగ్గురి కలయికతో అద్భుతమైన ప్రగతి

గుంటూరు,న ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అని పిలుస్తారు.. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్ షెడ్ పథకం కింద రూ.1.20 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం

సమష్టి ప్రదర్శనతోనే ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌ను కైవసం చేసుకున్నామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లతో ఆడటం మెగా టోర్నీకి గొప్ప సన్నాహకంగా మారుతుందని తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.దాంతో ఈ సిరీస్‌ను 2–1తో టీమిండియా కైవసం చేసుకుంది. వర్షం కారణంగా ఈ ఐదు టీ20ల సిరీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌గా మారిపోయింది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ విజయానంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. తమ ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం సాధ్యమైందని తెలిపాడు.'కాన్‌బెర్రాలో జరిగిన తొలి మ్యాచ్ కూడా పూర్తవ్వాలని కోరుకున్నాం. కానీ వర్షం మన నియంత్రణలో లేని విషయం. ఈ సిరీస్‌లో మా ఆటగాళ్లంతా సహకరించిన తీరు, ముఖ్యంగా 0–1తో వెనుకంజలో నిలిచిన స్థితి నుంచి మేం పుంజుకున్న విధానం అద్భుతం. ఈ గెలుపు క్రెడిట్ ఆటగాళ్లదే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాకు ఇది గొప్ప సిరీస్. పేసర్లు, స్పిన్నర్లు అద్భుతంగా రాణించారు. బుమ్రా–అర్ష్‌దీప్ సింగ్‌లది చాలా ప్రమాదకరమైన కాంబినేషన్.అక్షర్, వరుణ్ కూడా తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. గత మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ కూడా రాణించాడు. మా ఆటగాళ్లంతా ఇప్పటికే చాలా టీ20 క్రికెట్ ఆడారు. జట్టు కోసం ఏమైనా చేయగలరు. జట్టులోని ఆటగాళ్లంతా అద్భుతంగా రాణిస్తున్నందున తుది జట్టు ఎంపిక స్వీట్ హెడెక్ మారింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ వంటి మూడు బలమైన జట్లతో ఆడటం.. ప్రపంచకప్ టోర్నీకి గొప్ప సన్నాహకంగా ఉంటుంది.ఇటీవల భారత మహిళల జట్టు ప్రపంచకప్ గెలిచినప్పుడు వారికి అసాధారణమైన ప్రేక్షకాదరణ లభించింది. సొంతగడ్డపై ఆడుతున్నప్పుడు సహజంగానే చాలా ఒత్తిడి ఉంటుంది. కానీ అదే సమయంలో గెలవాలనే ఉత్సాహం, బాధ్యత కూడా కలుగుతోంది. దేశంలో ఎక్కడ ఆడినా ప్రేక్షకుల నుంచి మద్దతు లభిస్తుంది. టీ20 ప్రపంచకప్ ఒక అద్భుతమైన సవాల్. కానీ ఈ టోర్నీకి ఇంకా చాలా సమయం ఉంది. ఇంకా రెండు ముఖ్యమైన సిరీస్‌లు ఆడాలి. ఇంకా చాలా విషయాలను చూడాల్సి ఉంది. ప్రపంచకప్ మరింత రసవత్తరంగా ఉంటుందని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. సౌతాఫ్రికాతో పాటు ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్ గెలిచిన భారత కెప్టెన్‌గా సూర్య రికార్డ్ సాధించాడు.

# ప్రపంచకప్ విన్నర్‌ను పట్టించుకోని ప్రభుత్వం

భారత మహిళా క్రికెటర్, హైదరాబాద్ పేస్ ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డికి రేవంత్ సర్కార్ మొండి చెయ్యి చూపించింది. క్రీడాకారులను గౌరవించుకోవడం తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని గొప్పలు చెప్పుకునే రేవంత్ సర్కార్.. మహిళా ప్రపంచకప్ విజేత అయిన అరుంధతి రెడ్డిని మాత్రం పట్టించుకోలేదు. విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టులో సభ్యురాలిగా ఉన్న అరుంధతి రెడ్డి.. గురువారం రాత్రి హైదరాబాద్ నగరానికి చేరుకుంది.ప్రభుత్వం నుంచి ఆమెకు తెలంగాణ స్పోర్ట్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి ఒక్కరే స్వాగతం పలకగా.. మంత్రులు ఎవరూ వెళ్లలేదు. అవినీతి, కేసుల్లో కూరుకుపోయిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)ప్రతినిధులు కూడా ఎవరూ స్వాగతం పలకలేదు. ప్రభుత్వం నుంచి ఆమెకు ఎలాంటి సన్మాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయలేదు. శుక్రవారం మాత్రం తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తన కార్యాలయంలో అరుంధతి రెడ్డిని సన్మానించారు. ఎలాంటి క్యాష్ ప్రైజ్, బహుమతులు ప్రకటించలేదు.జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. అరుంధతి రెడ్డి విజయాన్ని పట్టించుకోలేదు. ఇతర మంత్రులు కూడా ఆమె విజయాన్ని గుర్తించలేదు. సీఎం దృష్టికి తీసుకెళ్లాల్సిన అధికారులకు కూడా ఎలాంటి సోయి లేకుండా పోయింది. గతంలో భారత పురుషుల టీ20 ప్రపంచకప్ 2025లో సభ్యుడిగా ఉన్న మహమ్మద్ సిరాజ్‌ను ఘనంగా సన్మానించిన రేవంత్ సర్కార్.. డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ. 600 గజాల ఇంటి స్థలం ఇచ్చింది. ఆసియా కప్ 2025 గెలిచిన తర్వాత నగరానికి వచ్చిన తిలక్ వర్మకు కాంగ్రెస్ సర్కార్ ఘనంగా స్వాతం పలికింది. బహుమతులు ప్రకటించకపోయినా.. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తిలక్ వర్మను ఘనంగా సన్మానించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎప్పుడూ ముందుంటుందని, ఇంటర్ చదివిన సిరాజ్‌కు గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి.. తమ సామాజిక వర్గానికే చెందిన అరుంధతి రెడ్డిని పట్టించుకోకపోవడం క్రీడా అభిమానులను ఆశ్చర్యపరించింది.పక్క రాష్ట్రం ఏపీలో మాత్రం వరల్డ్ కప్ ఛాంపియన్ శ్రీ చరణికి స్వాగతం పలికేందుకు మంత్రులు అంతా విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ చరణితో పాటు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను కూడా విజయవాడకు రప్పించారు. భారీ ర్యాలీతో నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దగ్గరకు తీసుకొచ్చారు. శ్రీ చరణి విజయానికి ఫిదా అయిన చంద్ర బాబు రూ. 2.5 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌తో పాటు కడపలో 1000 గజాల ఇంటి స్థలం, గ్రూప్–1 ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.అరుంధతి రెడ్డికి మాత్రం రేవంత్ సర్కార్ మొండి చెయ్యి చూపించింది. బహుమతి దేవుడెరుగు.. ఆమెకు సీఎం రేవంత్ రెడ్డితో కనీసం సన్మానం కూడా చేయించలేదు. హైదరాబాద్‌కే చెందిన మాజీ ప్లేయర్ మిథాలీ రాజ్‌ను కూడా కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే రేవంత్ సర్కార్‌పై క్రీడా అభిమానులు దుమ్మెత్తిపోస్తున్నారు.మహిళల వన్డే ప్రపంచకప్‌లో అరుంధతి రెడ్డి ఒక్క మ్యాచ్ ఆడకపోయినా ఆమె జట్టులో భాగంగా ఉంది. ఎక్స్‌ట్రా ప్లేయర్‌గా జట్టుకు సేవలందించింది. పురుషుల టీ20 ప్రపంచకప్ 2024 విజయంలో కూడా సిరాజ్ భాగంగానే ఉన్నాడు. అతనికి కూడా ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం దక్కలేదు. ఈ క్రమంలోనే సిరాజ్ తరహాలోనే అరుంధతి రెడ్డికి కూడా ప్రోత్సాహకం అందించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

# శుభ్‌మన్ గిల్‌పై వేటు పడేనా?

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్దమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు. రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడు.

ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి.

# ఉమెన్ టీమిండియాపై సినీ సెలబ్రిటీల ప్రశంసల వర్షం..

మెగాస్టార్ చిరంజీవి తన ట్విట్టర్ వేదికగా%ా% అభినందనలు తెలిపారు. 'వరల్డ్ కప్ ఫైనల్‌లో సంచలన విజయం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుకి అభినందనలు. ఇది కలలు కనే ప్రతి యువతి విజయం, వారిని నమ్మిన తల్లిదండ్రులు, ఉత్సాహపరిచిన ప్రతి అభిమాని విజయం. ఇలాంటి విజయాలు ఇంకెన్నో సాధించాలి'అని చిరు ట్వీట్ చేశారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా మన జట్టు విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రపంచ ఛాంపియన్స్‌గా నిలిచినందుకు భారత మహిళల జట్టుకి అభినందనలు. ఎంతో ధైర్యంగా పోరాడారు. ఉత్సాహంగా విజయాన్ని సొంతం చేసుకున్నారు. భారతీయులంతా మీకు సలాం చేస్తున్నారు' అంటూ ఎన్టీఆర్ ట్వీట్ చేశాడు. దీప్తి ఆల్‌రౌండ్ ప్రతిభ, షెఫాలి సూపర్ ఇన్నింగ్స్‌తో భారత్ మంచి విజయం సాధించింది. ఇప్పుడు భారతీయుల హృదయం గర్వంతో ఉప్పొంగుతుందని రాజమౌళి అన్నారు. ఇక విక్టరీ వెంకటేష్..దీనిపై మాట్లాడుతూ.. ' ఈ కిరీటాన్ని పొందడానికి మన మహారాణులు నిజంగా అర్హులు. ఇవి చాలా రేర్ మూమెంట్స్. ఈ విజయం కోసం టీమిండియా ఎంతో శ్రమించింది.భారత క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన రోజు' అని వెంకీ అన్నారు. విజయాన్ని ఎలా అందుకోవాలో టీమిండియా చేసి చూపించింది అని త్రిప్తి డిమ్రీ పేర్కొంది. మన ఛాంపియన్స్‌కి అభినందనుల అంటూ ప్రియాంక చోప్రా, ఇది ఒక చిర్మసరణీయమైన విజయం అని అనుష్క శర్మ, చరిత్ర సృష్టించారు, ఇవి మరిచిపోలేని క్షణాలు అని కియారా అద్వాని పేర్కొన్నారు.

# సమష్టి ప్రదర్శనతోనే చిరస్మరణీయ విజయం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో అర్ధశతాబ్దపు కలను సాకారం చేసుకుంది. 2005, 2017 ఫైనల్లో తృటిలో టైటిల్ చేజారగా.. ఈసారి మాత్రం భారత మహిళల జట్టు ఏ తప్పు చేయలేదు. ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్‌లో కపిల్ సేన సాధించిన విజయం భారత క్రికెట్ గతిని మార్చినట్టే.. హర్మన్ సేన సాధించిన తాజా విజయం మహిళల క్రికెట్‌ను మరో మెట్టెక్కించనుంది.ఫైనల్లో షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షోతో పాటు అమన్‌జోత్ కౌర్ మ్యాచ్ విన్నింగ్ క్యాచ్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాయి. తెలుగు తేజం శ్రీచరణి టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చగా.. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్‌తో బ్యాట్‌తో సత్తా చాటారు.ఈ విజయం నేపథ్యంలో భారత మహిళా క్రికెటర్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా భారత మహిళల విజయంపై స్పందించిన ఐసీసీ ఛైర్మన్ జై షా.. సమష్టి ప్రదర్శనతోనే ఈ చిరస్మరణీయ విజయం దక్కిందని చెప్పాడు. 'నాకు మహిళల క్రికెట్ అంటే చాలా ఇష్టం. భారత మహిళల జట్టు ఐసీసీ ట్రోఫీని నెగ్గడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం, మహిళల క్రికెట్ అభివృద్ధి కావడం వంటి పరిణామాలన్నీ మన కళ్ల ముందే కార్యరూపం దాల్చాయి. అందుకోసం ప్రత్యక్షంగా, తెర వెనుక పనిచేస్తోన్న కష్టానికి ఇదే నిదర్శనం.'అని జైషా పేర్కొన్నాడు.

# రంజీ ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీకి చేదు అనుభవం

రంజీ ట్రోఫీ 2025–26లో బీహార్ తరపున ఆడుతున్న కేవలం 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఒక్కసారిగా దేశ దృష్టిని ఆకర్షించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో రెడ్ బాల్ (టెస్ట్ ఫార్మాట్) క్రికెట్‌ను తలదన్నేలా టీ20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 67 బంతుల్లో 97 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన సెంచరీ రికార్డును నెలకొల్పే సువర్ణావకాశాన్ని కేవలం 7 పరుగుల తేడాతో కోల్పోయి నిరాశ చెందాడు. బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ, మేఘాలయతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సంచలనాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 67 బంతులు ఎదుర్కొని 97 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫోర్లు, సిక్సర్ల ద్వారానే ఆయన 60 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో గనుక వైభవ్ సెంచరీ పూర్తి చేసి ఉంటే, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా నిలిచి ఉండేవాడు. కేవలం 7 పరుగుల తేడాతో ఈ చారిత్రక రికార్డును సాధించే అవకాశాన్ని కోల్పోయాడు. పాట్నా గ్రౌండ్‌లో జరిగిన ఈ రంజీ మ్యాచ్‌పై భారీగా వర్ష ప్రభావం పడింది. నాలుగు రోజుల్లో మొదటి ఇన్నింగ్స్ కూడా పూర్తి కాలేదు. మేఘాలయ తమ తొలి ఇన్నింగ్స్‌ను 408 పరుగుల వద్ద డిక్లేర్




చేసింది. మొత్తం 166 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. దీనికి సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన బీహార్, కేవలం 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ చేసిన 97 పరుగులు ఉన్నాయి. మిగతా ఆటగాళ్లలో ఎవరూ 30 పరుగుల మార్కును కూడా చేరుకోలేదు. వైభవ్ అసాధారణ ప్రదర్శన ఈ ఇన్నింగ్స్‌లో ముఖ్యమైనది. రంజీ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన తర్వాత వైభవ్ సూర్యవంశీకి భారత జట్టులో చోటు దక్కింది. వైభవ్ సూర్యవంశీ ఇటీవల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ కోసం ప్రకటించిన భారత జట్టులో ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్ నవంబర్ 14 నుంచి ప్రారంభమవుతుంది. వైభవ్ ఈ టోర్నమెంట్‌లో ఒమన్, యూఏఈ, పాకిస్తాన్–ఎ వంటి జట్లపై ఆడే అవకాశం ఉంది. ఈ జట్టుకు జితేష్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో నెహాల్ వధేరా, రమన్ దీప్ సింగ్ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!?

**నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ..**

**గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 మ్యాచ్**

**కుల్దీప్, సంజూకు ఉద్వాసన పలికే అవకాశం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1–1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే




అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్‌కు నిరాశే ఎదురుకానుంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా టీమిండియా ప్రయోగాలు చేస్తోంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు




కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు.గాయంతో తొలి మూడు టీ20లకు దూరంగా ఉన్న నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులోకి వస్తే తుది జట్టులో చోటు దక్కనుంది. అతని కోసం శివమ్ దూబేను పక్కన పెట్టవచ్చు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా గిల్, సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే అతనికి నాలుగో టీ20 కీలకంగా మారింది.

ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

# మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం

**సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డేలు**

**మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ**

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతూ ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది.ఇప్పటికే భారత మహిళల క్రికెట్ బ్రాండ్ వాల్యూ 25 నుంచి 100 శాతానికి పెరిగింది. నెటిజన్లు కూడా టీమిండియా మహిళల తదుపరి షెడ్యూల్ గురించి ఆరా తీస్తున్నారు. మరో 7 నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇంగ్లండ్ వేదికగా జరగనున్న ఈ టోర్నీ కోసం టీమిండియా సన్నదం కానుంది.ప్రపంచకప్ విజయంతో భారత మహిళల జట్టుకు నెలరోజుల సుదీర్ఘ విరామం లభించనుంది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డే, మూడు టీ20ల సిరీస్‌తో హర్మన్‌సేన మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనుంది. డిసెంబర్‌లో ఈ సిరీస్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత జనవరి–ఫిబ్రవరి 2026 మధ్య వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్ జరగనుంది. ఈ సీజన్‌కు సంబంధించిన వేలం ఈ నెలాఖరులో జరిగే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత మూడు టీ20లు, మూడు వన్డేలు, ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత మహిళల జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటన ఫిబ్రవరి 15 నుంచి మార్చి 9వరకు సాగనుంది. మేలో భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య ట్రై సిరీస్ జరగనుంది. మే 2026లో జరగనున్న ఈ ముక్కోణపు సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 12 నంచి జూలై 2026 మధ్య ఇంగ్లండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్, 2009, 2010, 2018, 2023లో సెమీఫైనల్లో భారత్ వెనుదిరిగింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాతో కలిసి భారత్ గ్రూప్–ఏ ఉంది. ఈ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా భారత్ ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. వచ్చే ఏడాది మహిళల ఆసియా కప్ కూడా జరగనుంది. కానీ ఇంకా షెడ్యూల్ ఖరారు చేయలేదు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదిరింపులు

### మహిళ అని కూడా చూడకుండా హేళన

### ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

### సానుభూతి పొందే ప్రయత్నం

### తిప్పికొట్టిన మంత్రి పొన్నం

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# ఢిల్లీబాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం

### విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు

### ప్రధాన నగరాల్లో నిఘా కట్టుదిట్టం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి. అంతేకాదు దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు రోజులపాటూ విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ కొనసాగనుంది. ప్రతి ఒక్క ప్రయాణికుడినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్‌పైనా దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్టాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్స్ మాత్రమే కాకుండా బస్టాండ్స్, ప్రభుత్వ కార్యాలయాలూ, రద్దీ ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు దేశ సరిహద్దుల్లోనూ హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతోంది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 9 మంది దుర్మరణం పాలవ్వగా, 20 మందికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనతో



అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన మార్కెట్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు తాజా ఘటనతో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. మరోవైపు దాడి ఘటనపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్, ఎన్‌సీజీ, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలోని సీసీటీవీ దృష్యాలను పరిశీలిస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

### సాయంత్రం వరకు 47.16

### శాతం పోలింగ్ నమోదు

### క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం

### షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి

### పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

హైదరాబాద్,



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం









ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్ల హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్–లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్–లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు

న్యూఢిల్లీ,

ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే–47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమిర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# గీత వృత్తిదారుల సమస్యలు పరిష్కారించాలి

**పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి**

**రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరాస్వామి**

**జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

కల్లుగీత వృత్తిలో చెట్లపై నుండి పడి మరణించిన కుటుంబాలతో పాటు శాశ్వతంగా గాయపడిన వారికి చెల్లించాల్సిన రూ.13 కోట్ల ఎక్స్ గ్రేసీయా బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరాస్వామి, జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు డిమాండ్ చేశారు. కల్లు గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారించాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియాను 5 నుండి 10 లక్షలకు తాత్కాలిక గాయాలతో భాదితులైన వారికి 2 లక్షలకు పెంచాలి. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షనలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధాణ పాత పద్ధతిలోనే సర్టిఫికెట్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు. షెడ్యూల్ ఏరియాలోని కల్లు గీత వృత్తిలో వున్న గీత వృత్తిదారులకు సహకార సంఘాలు, టిఎఫ్తాలు ఇవ్వాలని, గీత వృత్తిదారు లందరికి రక్షణ వృత్తి పరికరాలు అందించాలని, నీర స్కీమ్ కల్లు గీత సహకార సంఘాల ద్వారా అమలు చేయాలని, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తిదారులకు 560 జీవో ప్రకారం సొసైటీలకు భూమి, షాపులకు స్థలాలు, వృత్తి అభివృద్ధికి సంక్షేమ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏండ్లు తరబడి పెండింగ్ లో ఉన్న ఎక్రేషియా బకాయిల విడుదల చేయాలన్నారు. పెండింగ్ వున్న గీత కార్మికుల పెన్షన్ దరఖాస్తులు, గుర్తింపు కార్డులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం గీతా కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ మోతిలాల్ కు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివాళ్ల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి, సాయ కార్యదర్శి పల్లె శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతపల్లి పుల్లయ, కుంభం జయరాములు, జోగు సురేందర్, గంట నాగేష్, మారగొని మల్లయ్య, బొడిగ బక్క శెట్టి, వనం వెంకన్న, కర్నాటి వెంకటేష్, దోతి పండరి, మిద్దెల రామలింగయ్య, బొడిగ బక్క శెట్టి, మారగొని మల్లయ్య, బొడిగె సత్తయ్య, ఉయ్యాల చంద్రయ్య, లెనిన్, కట్కూరి వెంకన్న, బోయపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన జీవోను సవరించాలి

**రోజు కూలి ఎనిమిది వందలు ఇవ్వాలి**

**వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి వ్యవసాయ కార్మికునికి 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013 సంవత్సరం నుండి నీటి వరకు గడిచిన 12 సంవత్సరాల కాలములో కనీస వేతనాల జీవోను గత ప్రభుత్వం నేడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సవరించకపోవడం సిగ్గుచూటని ఆయన విమర్శించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించి వ్యవసాయ కూలీల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉన్న అది అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో కూడా పేదలు, దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందలేదని, అట్టి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని తెలియజేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను వివిధ ప్రభుత్వ అవసరాల పేరుతో గుంజుకున్నారని, అనేక సమస్యలను సృష్టించి పాసుబుక్కులను రద్దుచేసి కొత్త పాసుబుక్కులు కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో మమ్ములను అధికారంలోకి తీసుకొస్తే ధరణి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం తెచ్చి భూసమస్యలన్నింటికీ పరిష్కారం చూపిస్తామని చెప్పారని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చిన పేదలకు మాత్రము ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. పెద్ద ఎత్తున గ్రామ రెవెన్యూ సభలు పెట్టి దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వము ఎందుకు పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆనాటి ప్రభుత్వాలు భూ పంపిణీ నిషేధం పెడితే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ని కొన్ని జిల్లాల్లో పట్టణాల్లో భూ పంపిణి నిషేధము ఎత్తివేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని పాలకుల హామీలు ఎన్నికల్లో తమ గెలుపు కోసం, తమ పదవుల కోసం తప్ప పేదల సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆర్థిక పరిస్థితిలో మార్పు రావాలన్న, ఆత్మగౌరవంతో జీవించాలన్న భూమి చాలా కీలకమని వెంటనే జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాదారు పాసుబుక్కులు




ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అందులో భాగంగా 50 ఏళ్ల నిండిన వ్యవసాయ పేదలందరికీ నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అలాగే అర్హులైన ఇండ్లు లేని పేదలందరికీ 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, కత్తుల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దలు, మన్నె బిక్షం, సహాయ కార్యదర్శిలు ఉడుగుండ్ల రాములు, చింతపల్లి లూర్తు మారయ్య, పెంట మల్ల సుకన్య, జిల్లా కమిటీ సభ్యులు దండు నాగరాజు, పోలే యాదయ్య, కావాలి కృష్ణయ్య, నాగయ్య, పూలమ్మ, అలివేలు, శ్రీరాములు నాయక్, కొమ్ము లక్ష్మయ్య, లెగిసెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 5.50 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత: మరికల్ ఎస్సై రాము

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)**



మరికల్: మరికల్ పట్టణ కేంద్రంలో దాసరి యువరాజు తండ్రి ,శాంతన్న, అశోక్ నగర్ కు చెందిన వ్యక్తి చుట్టుపక్కల ఇళ్లలో పిడిఎస్ రైస్ సేకరించి ఆత్మకూరుకు తీసుకువెళ్లడానికి ఉండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 5.50 క్వింటాళ్ల పి డి ఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి డిటి పంచనామానంతరం యువరాజు పై కేసు నమోదు చేయడం జరిగిందని మరికల్ ఎస్సై రాము తెలిపారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు.

**– భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత, డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)**




నారాయణ పేట: నారాయణపేట జిల్లా కేంద్రంలో , భీష్మ రాజ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్, నారాయణపేటలో ఘనంగా నిర్వహించారు. భీష్మరాజు ఫౌండేషన్ స్థాపించి నేటికీ సంవత్సరం కాలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని




ఫౌండేషన్ సభ్యులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముందుగా తమకు విద్యార్థులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమం అనంతరం, వివిధ గ్రామాల దేవాలయాలకు అభివృద్ధి కొరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం, విద్యార్థుల చదువులకై చెక్కుల పంపిణీ కార్యక్రమం, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యుల కొరకు 750000 విద్యార్థులు చదువులకై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. అదేవిధంగా చేనేత కార్మికులకు ప్రతినెల 1000 రూపాయల సహాయం కింద ఒక సంవత్సరానికి గాను ప్రతి ఒక్కరికి 12,000 రూ , ల చెక్కును అందివ్వడం జరిగింది.అనంతరం వివిధ సంఘాల నాయకులు భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ కు శాలువాలతో గజమాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆటో యూనియన్ డ్రైవర్లకు 25 కేజీల సొనారైస్ బియ్యాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, వివిధ గ్రామాల సంఘాల నాయకులు, సహ సహకారాలు పొందిన వారు స్థానికులు యువకులు పాల్గొన్నారు.

# వడ్లను పరిశీలించిన మరికల్ తహసిల్దార్, రామకోటి.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి.)**



మరికల్: నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామ స్టేజి వద్ద మంగళవారం నాడు మరికల్ మండల తహసిల్దార్ రామకోటి ఆధ్వర్యంలో వడ్లను పరిశీలించారు. తహసిల్దార్ వెంబడ ఆర్ ఐ , సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత:

**– మరికల్ ఎస్సై రాము.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)**



మరికల్: మరికల్ పోలీసులు టౌన్ లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కర్ణాటక రాష్ట్రం నుండి షాద్‌నగర్ వైపు వెళ్తున్న డిసిఎం వాహనంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్నందున మరికల్ పోలీసులు పట్టుకొని తనిఖీ చేసి విచారించగా డిసిఎం వాహనంలో 8 ఎద్దులు, 5 గోవులు, 1 గేదె ఉన్నట్లు గుర్తించమని వాటికి ఎలాంటి పర్మిషన్ లేదు అని కర్ణాటక రాష్ట్రం గంగావతి గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ రామన, యజమాని ఖలీం లపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మరికల్ ఎస్ఐ రాము తెలిపారు. పట్టుబడిన గోవులను నర్వ మండలంలోని శంకర్‌లింగం గోశాలకి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గోవులను ఎలాంటి అనుమతి లేకుండా తరలించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వం

**టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ**

**ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళులు**



**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో:**

తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత, కాలమిస్ట్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ నిరుపేద, నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన, హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు వెంకటేశ్వర్లు, టి.అశోక పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి .... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**చలి తీవ్రతతో తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**కపాస్ కిసాన్ యాప్ లో దగ్గరలోని జిన్నింగ్ మిల్లుకు స్లాట్ నమోదు చేసుకోవాలి**

**కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు వేదికలలో నమోదు చేసుకోవాలి**

**ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి, పలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్స్, పొన్నేకల్లులోని సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదు లను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పత్తి పంటను తేమ యంత్రంతో పరిశీలిస్తున్న తేమశాతం ను గమనించారు. రైతులతో మాట్లాడుతూ, వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చలిమంచు దృష్ట్యా తేమశాతంలో కొంతమేర వెసులుబాటు ఇవ్వాలని, ఆకాల వర్షాల వలన కొంత పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని, సెంటర్ లో కొనుగోలు సాయంత్రం సమయం పెంచాలని, తెచ్చుకున్న పంటను ఆదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ అధికారులను కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ



నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి పంట తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని, అలాగే రైతులు తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. జిన్నింగ్ మిల్స్ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసువచ్చిన పత్తిని అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా ఆదే రోజు కొనుగోలు అయ్యేలా చూడాలన్నారు. నవంబర్ నెలలో అధికంగా పత్తి పంట కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సౌకర్యార్ధం కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా హెల్ఫ్ సెల్ఫ్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంటను ఆర బెట్టుకుని 12శాతం నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసుకొని పత్తి పంట విక్రయం జరిగేలా రైతులు చూసుకోవాలన్నారు. మారిన వాతావరణం, తీవ్రమైన చలి పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం విషయంలో 12 శాతం పైగా ఉన్న పత్తిని కూడా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని అన్నారు. పత్తి రైతులతో పాటు కౌలు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని, రైతులతో పాటు కౌలు రైతులు యాప్ లో నమోదు చేసుకుంటే పత్తి అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు వీరాంజనేయులు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి

## నేరాల నియంత్రణ, ప్రజా క్షేమం కొరకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**

నేరాలను నియంత్రించేందుకే, ప్రజా క్షేమం కొరకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఏ భాస్కర్ తెలిపారు. సోమవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ





సందర్భంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన, ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసిన మద్యం అమ్మకాలు గుడుంబా తయారీ అమ్మకాలు గంజాయి అమ్మకాలు సేవించే లాంటి పనులు చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి, స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీలో సరైన ధృవపత్రాలు లేని 31 వాహనాలను పట్టుకొని వాహన యజమానులకు జరిమాన విధించారు. అదేవిధంగా కాలనీలోని బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకం దారుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా విక్రయిస్తున్న మద్యం, గుడుంబాను పట్టుకొని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, దేవపూర్ ఎస్ఐ గంగారాం, , కాసీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి సర్కిల్ పరిధిలోని ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహాయం కోరడం మానసిక ధైర్యానికి సంకేతం

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**

పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, దాని కొరకు వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తన ప్రమాణాలు అత్యంత అవసరమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పోలీస్ సిబ్బందిలో వ్యక్తిగత భద్రత ప్రమాణాలు, మానసిక ధైర్యం, స్వీయ క్రమశిక్షణ, విధి నిర్వర్తనలో ప్రవర్తన నియమావళి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో మంగళవారం సిపి ప్రత్యేక చొరవతో రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వైద్య



నిపుణుల సహాయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం సిటీ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజాసేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై, అధిక పని ఒత్తిడికి గురవుతారని తెలిపారు. పని ఒత్తిడితోపాటు వ్యక్తిగత సమస్యలు, చెడు అలవాటు వంటి కారణాలతో కొంతమంది సిబ్బందిలో మానసిక ఆందోళనలు, నిస్పృహ పెరుగుతున్నాయన్నారు. పోలీస్ సిబ్బందికి విధి నిర్వర్తనలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. పని ఒత్తిడి పరిస్థితిలో ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ముఖ్యమని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ సమస్యలను నమ్మకంగా పంచుకోవాలని, అవసరమైతే సహాయం కోరాలని, సహాయం కోరడం బలహీనత కాదని, మానసిక ధైర్యానికి సంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా నిపుణులు పోలీసులకు ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచన రాకుండా మానసిక బలాన్ని పెంపొందించే మార్గదర్శకాలు, సిబ్బంది మధ్య పరస్పర సహకారం, కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, వ్యక్తిగత సంతోషం, స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవనశైలి, కుటుంబ సమతుల్యత తదితర అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఎంవి ఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలి

**మందమర్రి/ చెన్నూరు నవంబర్ 11 అక్షర కలం ప్రతినిధి:-**





మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ లో నిర్వహించిన మిషన్ హెల్ది సింగరేణి, ప్రాచీన యోగ దినచర్య,15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొని, తమ సందేశాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు మిషన్ హెల్తి సింగరేణి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన కుటుంబం బాగుంటుందని, కుటుంబం బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని తద్వారా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరం కృషి చేసిన వాళ్ళం అవుతామని, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు నేర్చుకోవడం నేటి యువతపై ఆధారపడి ఉందని వారన్నారు. శారీరక శ్రమ, ఆటలతో పాటు యోగాను కూడా జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని యోగ శిక్షకులు షణ్ముఖ శివచంద్ర (హైదరాబాద్)15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన పై అవగాహన కల్పించడానికి రావడం జరిగిందని, వారు ప్రాచీన యోగా యొక్క వివరాలు నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లను సింగరేణి ఉద్యోగులకు సవివరంగా తెలియజేయడం చెప్పిన ప్రతి ఒక్క విషయాన్ని సింగరేణి ఉద్యోగులు తప్పక పాటించాలన్నరు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి. లలిత్ ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, టి. శ్రీధర్ జీవీటీసీ మేనేజర్, జీవీటీసీ శిక్షకులు అశోక్, డి.వై పి.ఎం అసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజనాలు ......







**నల్లగొండ అక్షర కలం**

మదర్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా సభ్యులంతా ఉత్సాహంగా ఆడిపాడారు. మదర్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకురాలు గోలి రజిత రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ పట్టణంలోని రాజీవ్ పార్క్ లో కార్తీక వనభోజనాలను ఘనంగా నిర్వహించారు.తొలుత ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఉత్సాహంగా గడిపారు. అనంతరం సామూహిక వనభోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, శికిలంబట్ల యాదగిరి,రాష్ట్ర అధ్యక్షుడు గోలి భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రాజు నాయుడు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీదేవి, కోశాధికారి సుంకం విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమల్ల ప్రకాష్ గుప్తా, ఉపాధ్యక్షులు కస్తూరి లక్ష్మి,మెండే శేఖర్ యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ మన్నెం సైదులు యాదవ్, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, బాలమణి, స్రవంతి, గుమ్మడవెల్లి శ్రీనివాసులు, దేవుని పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి

### మొక్కలతోనే మానవాళి మనుగడ

### సదా సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సంగి సంతోష్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**

సమాజంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, మొక్కలతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుందని సదా సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ తెలిపారు. సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమంలో భాగంగా 55వ రోజు మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణ విజయక్రాంతి తెలుగు దినపత్రిక పాత్రికేయుడు చెట్టిపల్లి విజయ్ చేతుల మీదుగా సేవా సంఘం ఆధ్వర్యంలో



పట్టణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్విరామంగా మొక్కలు నాటే కార్యక్రమం యజ్ఞంగా చేపట్టడం జరిగిందన్నారు. మొక్కలు నాటి సంరక్షించడంతో పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని, స్వచ్ఛమైన గాలి మొక్కల తోనే సాధ్యమవుతుందని తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించడం వల్ల పర్యావరణం కాలుష్యం బారిన పడకుండా ఉండటమే కాకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి, భూగర్భ జలమట్టం పెంపొంది, పంటలు సాగు పెరుగుతుందన్నారు. వీటన్ని%శీ%టిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. విజయ క్రాంతి పాత్రికేయుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ, మొక్కలు నాటడాన్ని యజ్ఞంగా నిర్వహిస్తున్న వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమంలో



భాగస్వామ్యం అవ్వడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎండి సలామొద్దీన్ పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

అక్షర తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మగారాల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ ఇజ్రాయిల్ దేశంలో విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్ లో నిర్మాణ కార్మికులు జిప్సం వర్కర్స్, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్, బ్లాక్ బిల్డర్స్ గా పనిచేయడానికి పెద్ద డిమాండ్ ఉందని, ఈ ఉద్యోగాలకు నెలకు భారత కరెన్సీలో 1,62,000 ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తున్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం ఎస్ఎస్సి ఉత్తీర్ణులై, కనీసం మూడు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండి, 21 - 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని సూచించారు. టామ్ కామ్ ఉద్యోగ డ్రైవ్ నవంబర్ 13న నస్పూర్ లోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని సెమినార్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్ ను %శీఎశీఎ.తీవంబఎవఎస్త్రఝఅశ్రీ.ఎశీఎ% కు ఈ - మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు టామ్ కామ్ నెంబర్ లు 9704570248, 9440049937, 9440051452 నెంబర్లు, వెబ్ సైట్ %ష్ష్ష్.శీఎశీవ్.వశ్రీఝఅస్త్రఝఝ.స్త్రశీజ.అఅ% లో సంప్రదించవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి, జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల అనంతరంస్థానిక మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో మైనారిటీస్ వెల్ఫేర్ డే మరియుజాతీయ విద్య దినోత్సవం



సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతుల ప్రధానం చేశారు.

# తేమ శాతాన్ని కరెక్టుగా చూసి తూకం వేయాలి : జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్





**చిట్యాల: అక్షర కలం,**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైసు మిల్లుల్లోకి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ వేగంగా రైస్ మిల్లులో దించుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును ఆకస్మిక%శీ%గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుకు కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంటనే దించుకునేలా రైస్ మిల్లర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని దించుకునే ప్రక్రియ ఈ మిల్లులో ఆలస్యం అవుతుందని తమకు కంప్లైంట్ వచ్చిందని దానికి గల కారణాలను ఆయన తెలుసుకున్నారు. ఏదేమైనా ధాన్యం మిల్లులో దిగుమతి వేగవంతంగా జరిగేలా చేసి రైతులకు అన్నివిధాలా సహకరించాలని సూచించారు. అనంతరం భువనగిరి రోడ్డులో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ఏ విధంగా జరుగుతున్నాయో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తేమశాతాన్ని సక్రమంగా పరిశీలిస్తున్నారా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకుండా వెంటనే పరిష్కారం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఉన్నారు. ఇంచార్జ్ తాసిల్దార్ బి. విజయ, సిబ్బంది ఉన్నారు

## ఉపాధ్యాయుడిగా మారిన..జిల్లా కలెక్టర్ హనుమంతరావు..



**యాదాద్రి/ పోచంపల్లి నవంబర్ 11 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవి పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించి,పదవ తరగతి విద్యార్థులకు గణిత బోధన చేశారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలన్నారు.పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలంటే విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో అర్థమయ్యేలా వివరించారు. 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 200 మందికి సైకిల్ బహుమతిగా ఇవ్వడంతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించడం జరుగుతుందన్నారు.స్కూల్లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే పాఠశాలకి వాచ్మెన్ లేకపోవడంతో మందు బాబులు పాఠశాలలకు వచ్చి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో వెంటనే కలెక్టర్ చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డికి ఫోన్ చేసి పాఠశాలకు ప్రతిరోజు పెట్రోలింగ్ పోలీసులను పంపించాలని ఆదేశించారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**చిట్యాల, : (నవంబర్ 11) అక్షర కలం ,**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మేనేజర్ లావణ్య కుమారి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని గ్రీన్ గ్రో స్కూల్ మరియు న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం , ఎదగనిద్దాం చదవనిద్దాం అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలగొండ జిల్లాలో ఆడపిల్లల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని, శిశు విక్రయాలు , బాల్యవివాహాలు అత్యధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇటువంటి సంఘటనల వల్ల ఆడపిల్లలపై వివక్షత ఏర్పడుతుందని, ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు ఇటువంటి వాటిని ఆపాలంటే విద్యార్థులకు విద్యార్థి దశలోనే అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఆడపిల్లల అమ్మడం మరియు శిశువిక్రయాలపై, బాల్యవివాహాలు పై ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, విద్యార్థులకు తెలియజేశారు. ఏ ప్రాంతంలోనైనా శిశు విక్రయాలు కానీ అక్రమంగా దత్తత తీసుకున్న వారికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆడపిల్లకు ఆపద వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ను 1098 సంప్రదించాలని అన్నారు. మహిళ, బాలల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు గాను గ్రీన్ గ్రో స్కూలు యాజమాన్యం ప్రాజెక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ లావణ్యకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ వెంకటమ్మ, , గ్రీన్ గ్రో స్కూల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు అంగన్వాడి టీచర్ దాడి అరుణ అపర్ణ బుజ్జమ్మ మమత తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల పోలీస్ స్టేషన్లో డిఎస్పీ శివరామిరెడ్డి తనిఖీలు

**చిట్యాల : ( నవంబర్ 11 ) అక్షర కలం,**

నల్గొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ను నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు . అంతేకాకుండా పోలీసులు అత్యవసర పరిస్థితులలో వినియోగించే వస్తువులను వాటి నాణ్యతను పరీక్షించారు గ్రామ పోలీసు అధికారులు, ఆయా గ్రామాల ప్రజలకు నేరాల పైన ఎటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించాలని, నేరాలు జరగకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని



తెలియజేశారు ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి సీఐ కే నాగరాజు ఎస్సై ఎమ్ రవికుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**





భారత తొలి విద్యాశాఖ మంత్రిగా వినూత్న సంస్కరణలతో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, బాలిక విద్యను ప్రోత్సహించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

అక్షర వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం– 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన



ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల, ఇటిక్యాల, గంపలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యం కోసం త్రాగునీరు, నీడ వసతి కల్పించడంతో పాటు గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడంతో పాటు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టుల వద్ద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11:**

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పిఎంజెజెబివై, సుకన్య ఇతర



కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పివిఎస్ఎన్ కుమారి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ వై రమేష్, పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట అక్షర కలం

మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందరికీ పుస్తకాలు వచ్చాయా? సిలబస్ ఎంతవరకు అయిందని? హాస్టల్లో భోజనం బాగుందా? చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు. అనంతరం చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను ఆయన తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. దీనివల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్లో సీటు వస్తుందని, అంతేగాక ఏదైనా ఉపాధి ,ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగుతారని చెప్పారు. పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని, ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం, అభ్యసనం చేయాలని అన్నారు. ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని, ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.అనంతరం ఇదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు .జిల్లా కలెక్టర్ వెంట ఎంఈఓ శాంతయ్య ,తదితరులు ఉన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని, సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియా, బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరుపొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డిఈఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతీలాల్, మైనారిటీ నాయకులు డాక్టర్ ఎంఏ ఖాన్, సయ్యద్ హసన్, ఎండి సలీం, ఎంఏ రఫీ, ఉమర్ షరీఫ్, సయ్యద్ జాఫర్, బాబాజియఉద్దీన్, మసిఉద్దీన్, అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి





## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షర కలం

మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం తొండ, కోక్యా నాయక్ తండా,ఫణిగిరి లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తొండ లో ఎఫ్ పి వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇదివరకే చెప్పడం జరిగిందని, ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని , పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు.అనంతరం ఇదే మండలం కోక్యానాయక్ తాండ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు. అంతేకాక రైతులతో మాట్లాడుతూ ఎంత దాన్యం తీసుకువచ్చారని? తేమశాతం ఎంత ఉందని? అడిగారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కుప్పలు వచ్చాయని? సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నది ?లేనిది? తనిఖీ చేశారు. 57 మంది రైతులు దాన్యం తీసుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి నియమించిన ఏఓ ,ఏఈఓ వివరాలను అడగడమే కాకుండా వారితో మాట్లాడారు. ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి లారీలు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ట్రక్ సీట్ వివరాలను అడిగారు. కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలన్నింటిని కనుక్కున్నారు.ఫణిగిరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని, సరైన తేమశాతంతో కొనుగోలుకు ఎన్ని కుప్పలు సిద్ధంగా ఉన్నాయని? అడిగి తెలుసుకున్నారు. హమాలీ ఎంత తీసుకుంటున్నారని? ప్రశ్నించారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి సరైన తేమ శాతం తో ధాన్యం వచ్చినట్లయితే జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు . జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు తహసిల్దార్ హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## టెలికాన్ఫరెన్స్ లో అధికారులకు పలు సూచనలు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

వానాకాలం ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నవంబర్ తోపాటు, డిసెంబర్ మొదటి వారం వరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడిన, నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాల



ఇన్చార్జీలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తేమశాతాన్ని పరిశీలించి 17 శాతం తేమ వచ్చిన వెంటనే తాలు, తరుగు వంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో ఉంటే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లలో ఏలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు అన్నింటిని సంసిద్ధం చేసుకోవాలని, లారీలు ,హమాలీల కొరత ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాక మిల్లుల వద్ద కూడా మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని, స్థలం, హమాలీల సాకుతో, తాలు, తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకూడదని, ఎవరైనా ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం సేకరణ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ట్రక్ సీట్ల జారీ, తూకం, నాణ్యత ప్రమాణాల ధృవపత్రాలు జారీ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ దాన్యం సేకరణకకు సంబంధించి సూచనలను జారీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, డి.ఎస్.ఓ వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,డిసిఓ పత్యా నాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు మాట్లాడారు. ఈ టెలి కాన్ఫరెన్స్ కు తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షార్ట్ సర్క్యూట్....తప్పిన పెను ప్రమాదం...

వలిగొండ నవంబర్ 11 అక్షరకలం:మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి..అక్కడే విధుల్లో ఉన్న ఎంపిహెచ్ఓ రమేష్ తో పాటు సిబ్బంది స్వామి గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తుండగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాగ,ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు..దీంతో ఆసుపత్రిలో వైద్య సామగ్రితో పాటు పరికరాలు పూర్తిగా ధ్వంసమైనాయి..మంగళవారం చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద ఆసుపత్రిని పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వలన ఆసుపత్రి పూర్తిగా ధ్వంసం అయిందని,వైద్యానికి సంబంధించిన పరికరాలు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందన్నారు.షార్ట్ సర్క్యూట్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని,నష్టాన్ని అంచనా వేసి జిల్లా వైద్యాధికారికి నివేదిక అందజేసి త్వరగా వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఆమె వెంట వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణు మాధవితో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు..



# క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం

## ప్రముఖులను ఆదర్శంగా తీసుకొని ప్రతిభ చాటాలి

## పాఠశాలలను నిత్యం విజిట్ చేస్తా

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. నాగార్జునసాగర్. మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగ తుల గురుకుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14.19 పోటీలను నిర్వహించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ. క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు.ఇప్పటి నుంచి బాలికల, బాలుర పాఠశాలలను నిత్యం విజిట్ చేస్తానని పేర్కొన్నారు. తెలుగువారికి క్రీడల పట్ల మక్కువ ఎక్కువ చూపిస్తారు. వి ఎస్ లక్ష్మణ్, క్యాబినెట్ మంత్రి అజారుద్దీన్ ఐపీఎల్ 6 కొట్టిన క్రీడాకారుడు షెమిద్దీన్ లాంటి క్రీడ



ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని ఈ దిగ్గజాల కృషి క్రమశిక్షణ పట్టుదల యువతకు ఆదర్శమని తెలిపారు. క్రీడలతో మానసిక ధైర్యం పెరుగుతాయన్నారు.కవాతు చేసిన విద్యార్థులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, ఆర్సిఓ స్వప్న మండల విద్యాధికారి తరి రాము, డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ వేణు, ప్రిన్సిపల్ రవికుమార్, ఎస్సై ముత్తయ్య, పాల్గొన్నారు.



# విద్య ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి





## జిల్లా కలెక్టర్ తేజేస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షర కలం

మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా, స్వతంత్ర సమరయోధుడుగా సేవలందించారని కలెక్టర్ అన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా, బెంగాల్ కరువును దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వాతంత్రం వస్తే తప్ప దేశ ప్రజలకు స్వేచ్ఛదక్కదని స్వతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బెంగాలీ, అరబ్బీ పర్షియా, ఉర్దూ, ఇంగ్లీష్ వంటి ఎన్నో భాషలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీన్యుడని, మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రత్యేకించి ఉర్దూ వార్తాపత్రికలను సైతం తెప్పించారని అన్నారు. ముస్లిం కమ్యూనిటీలో సాంఘిక సంస్కరణల కోసం కృషి చేశారని, అన్ని రంగాలలో ముస్లింలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుకున్నారని,ఐఐటీలు , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జామియా ఇస్లామీయ యూనివర్సిటీ తో పాటు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని, ప్రజల్లో విద్య ద్వారా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ఆయన ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సూర్యాపేట జిల్లాలో విద్యలో నాణ్యత తో పాటు, అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు అన్ని స్థాయిలలో జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదని, కేజీబీవీలు ,మోడల్ పాఠశాలలు అన్ని విద్యాసంస్థల్లో మార్పుల కోసం కృషి చేస్తున్నామన్నారు. అయితే పాఠశాల విద్య తర్వాత మధ్యలో బడిమాని వేసే వారి సంఖ్య పెరిగిపోతున్నదని, అందులో ప్రత్యేకించి ముస్లిం మైనార్టీల సంఖ్య ఎక్కువగా ఉందని, ఉన్నత విద్యలో మైనార్టీ విద్యార్థుల శాతం తక్కువగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఉందని ,చదివితేనే భవిష్యత్తు బాగుంటుందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఎంతో మంది ఇంకా ఉన్నత స్థాయి చదువులకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు మైనార్టీసంస్థలు సైతం విద్యాపరంగా అధునాతన సౌకర్యాలు, అలాగే అందరిని చదివించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్ళడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, సూర్యాపేట జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ,పలువురు మైనార్టీ పెద్దలు కలీం అహ్మద్,అబూబాకర్ సిద్ధికి, అంజద్ అలీ, టిఎన్జీవో సెక్రటరీ శ్యామ్ తదితరులు మాట్లాడారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయమని...- అదనపు కలెక్టర్ నగేష్....






మెదక్, నవంబర్ 11(అక్షరకలం):-

అబుల్ కలాం 137ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ నగేష్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని చెప్పారు. కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భీష్మరాజ్ ఫౌండేషన్,చేర్మెన్, డాక్టర్, రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంలో భీష్మరాజ్ ఫౌండేషన్ డాక్టర్ "కె' రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మాదాసి, మాదారి కురువ సంఘం నారాయణపేట జిల్లా నాయకులు నాయకులు మర్యాదపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిండు నూరేళ్లు అష్టశ్వర్యాలు తో తులతూగాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు జిల్లా నారాయణపేట ప్రధాన కార్యదర్శి గడ్డం తిప్పన ,ఉపాధ్యక్షులు గున్నపోళ్ల వెంకటప్ప, గౌరవ అధ్యక్షులు సింగారం బసవరాజ్ , జాయింట్ సెక్రెటరీ మహిపాల్, నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు కొన్నింటి కె. హన్మంతు, గౌరవ అధ్యక్షులు గున్నపొల్ల చిన్న వెంకటప్ప, ఉపాధ్యక్షులు మాలే నరసింహ, ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, పి. మల్లేష్ మరికల్ తదితరులు పాల్గొన్నారు.

## "చదువుల పండుగ, కలలు కనేద్దాం, నేర్చుకుందాం, సాధిద్దాం!"

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)

జిల్లా కలెక్టర్ మరియు పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష నారాయణపేట జిల్లా ఆదేశానుసారం ఈరోజు మరికల్ మండలంలో చదువుల పండుగ, కలలు కనేద్దాం, నేర్చుకుందాం, సాధిద్దాం కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా బ్రాండింగ్ చేస్తూ, కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్విజ్, స్పెల్ బి మరియు రీడింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి మూడవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను భాగస్వాములను చేస్తూ, ఈ పోటీలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు అభినందన ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పాఠశాలలకు భాగస్వామ్య ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ మిర్జా కలీముల్లా మాట్లాడుతూ చదువుల పండుగ అనే 100 రోజుల పఠనోత్సవం కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు విజయవంతం చేయాలని కోరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మీర్జా కలీముల్లా , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగరత్నమ్మ, శ్రీ గోవర్ధన్ గౌడ్ శ్రీ విజయ కృష్ణ , శ్రీ శివ కుమార్ సి ఆర్ పి రిసోర్స్ పర్సన్లు శ్రీ సురేష్ , శ్రీ వేముల సుధీర్ , శ్రీ వినోద్, శ్రీ జ్ఞానేశ్వర్ నటరాజ్ , శ్రీ రవీందర్ రెడ్డి, శ్రీ కిషోర్ , శ్రీ సంతోష్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు మండల వనరుల కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ.



అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,నవంబర్ 11,

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం తిలేరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో,మరికల్ మండల ఎంపిడిఓ మరియు మాజీ సర్పంచ్ రేవంతమ్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న , జంగిడి రవి, బోయ వెంకటేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచి కరమైన భోజనాన్ని అందించాలి

### - విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పేట కలెక్టర్.

మక్తల్:

విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం ఆమె మక్తల్ పట్టణం లోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి ( జాతీయ విద్యా దినోత్సవం) వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అజాద్ జయంతి గురించి స్పీచ్ లు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి సిలబస్ ఇప్పటివరకు ఎంత



వరకు పూర్తి అయిందని విద్యార్థులను ద్వారా తెలుసుకున్నారు. ఏ సబ్జెక్ట్ చదవడానికి కష్టం అవుతుందని ప్రశ్నించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలపగా అందులో 20 మంది విద్యార్థులు 550 పై మార్కులకు పైగా సాధిస్తామన్నారు. తర్వాత భోజన సదుపాయల పై కలెక్టర్ ఆరా తీశారు. రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తారని లేచాక ఏమి చేస్తారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఫ్యూచర్ ప్లానింగ్ గురించి ఒక్కొక్కరిని అడిగారు. ఏమేమి ఆటలు ఆడతారని ప్రశ్నించారు.




స్లిప్ టెస్టులు పెడుతున్నారా? లేదా ? నాన్ వెజ్ తింటున్నారా లేదా అని, మెస్ కమిటీ ఉందా ? ఆ కమిటీ సభ్యులు ముందుగా భోజనం రుచి చూస్తున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, రుచిని తెలుసుకునేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి.

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి)

స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు.మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్





జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి, "నేషినల్ ఎడ్యుకేషన్ డే", "మైనారిటీ వెల్ఫేర్ డే" 11వ నవంబర్ ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో జయంతి ఉత్సవ సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎం ఏ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ సిబ్బంది, మైనార్టీ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

నల్లగొండ అక్షర కలం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ఎన్నో శాఖలలో రిటైర్ అయినప్పటికీ వారికి చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడం లేదని, దీంతో బకాయిలు 13వేల కోట్లకు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యల కారణంగా ఒక్క నల్గొండ జిల్లాలోనే 16 మంది ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ఈ ఆత్మహత్యలకు కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని, వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని వారు దాచుకున్న డబ్బులు తప్ప ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని అన్నారు.ఎవరు దాచుకున్న డబ్బులను వారికి



ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదని,దీంతో ఆర్థిక సమస్యలతో అనేకమంది సతమతమవుతున్నారని అన్నారు.తక్షణమే పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్,కుకుడాల గోవర్ధన్, ఎండి అబ్దుల్ ఖాదర్, వనం వాణిశ్రీ,కాంపల్లి రాఫెల్, కొంపల్లి బిక్షపతి, ముజాహిద్, రామకృష్ణారెడ్డి, బాణాల పరిపూర్ణాచారి,గుండాల బిక్షమయ్య, రాపోలు వెంకటేశం, మిరియాల కేశవులు,చొల్లేటి యోగేంద్రనాథ్, వెంకటరెడ్డి, సూర్యనారాయణ, సురేష్ కుమార్, గుంటి సత్యపాల్, వెంకయ్య, మదనాచారి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# సామినేని హంతకుల అరెస్టు చేయాలి..

## డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి

### రాజకీయ కక్ష్యలతోనే హత్య

### ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో:**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని



రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని... ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు.

**రాజకీయ కక్షతోనే హత్య**

రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశాను.. అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్థ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

# పేదలకు ఆరోగ్య భరోసా!

### – మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ

### 83 మందికి రూ. 29 లక్షల సహాయం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం



చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐటీయు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి....

### –కార్మిక చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి...

### – హమాలి లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి....

**కొల్చారం, నవంబర్ 11(అక్షర కలం):–**

డిసెంబర్ 7 8 9 తేదీలలో మెదక్ పట్టణం లో జరిగే సి ఐ టీ యు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలునిచ్చారు. మంగళ వారం కొల్చారం మండల కేంద్రంలో మంగళవారం హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోరే, హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.



కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన 4 లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక శాఖ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డుకుంటు న్నారని విమర్శించారు. కార్మికులతో చేయించుకుంట ున్నాం ´న్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణానికి రాష్ట్రం ఐదు లక్షలు కేంద్రం ఐదు లక్షలు 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలనీ డిమాండ్ చేశారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని,7 వ తేదీన బహిరంగ సభకు జిల్లాలోని కార్మిక వర్గం అందరూ తప్పకుండా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కిష్టయ్య , నాయకులు కృష్ణ, మల్లేశం, సత్తయ్య , రామకృష్ణ , మహేందం పాల్గొన్నారు.

# వైభవంగా రేణుకా మాతాకు అభిషేకం....





**కొల్చారం, నవంబర్11(అక్షర కలం):–**

ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం 26 వ మంగళవారం నాడు ఎనగండ్ల గ్రామానికి చెందిన కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, సంఘమేశ్వర్, ప్రభాకర్,టీ. ఆంజనేయులు, నాగభూషణం,చౌరి గారి చిన్న రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్,రాజిరెడ్డి భాస్కర్, సంజీవ్ రావు, సాయి కుమార్ సుధాకర్ గౌడ్,పాంద్ర వెంకటేష్, వెంకటరమణ, పాపగౌడ్, నారాయణగౌడ్, రామానుజం, నాగరాజు పాల్గొన్నారు.

# హెవెన్ ఆఫ్ హోప్ హై స్కూల్ విద్యార్థులు

### రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 11 అక్షర కలం ప్రతినిధి:–**

మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామం లోని హెవెన్ ఆఫ్ హోప్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు బాలుర విభాగం నుండి అండర్ 17 ఇయర్స్ సాహస నోహ్ విగ్, మహేష్, గిరిధర్, రంజిత్‌బాలికల విభాగం నుండి రిషిత, అలక్షిత, రత్నకుమారి, వైష్ణవి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కార్లిన్ విగ్ మంగళవారం తెలిపారు. ఔట్రీచ్ మ్యాప్ డైరెక్టర్‌పాల్ విగ్‌విద్యార్థులను అభినందనలు తెలిపిన అనంతరం ప్రిన్సిపాల్ క్లారిన్ విగ్ మాట్లాడుతూ.. ఇటీవల జరగబోయే నల్గొండ జిల్లాలో 14, 15, 16 తేదీలలో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు వీరు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరికి కోచింగ్ ఇస్తూ విద్యార్థులను ఆటల పోటీల్లో ముందుకు తీసుకెళుతున్నపీఈటి గాలి పెల్లి సురేందర్ ని ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

### ఖమ్మంలో అందెశ్రీకి టిజేఎఫ్ ఘన నివాళులు

### జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు

### తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అందెశ్రీ

### తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పొన్నెబోయిన సాంబశివరావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ.. చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి



అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హరీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955